www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 12 ఆగస్టు 2023

5

తిరుపతి

వెన్నుదశలో 'మొవ్వపురుగు' నివారణ మందులొద్దు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వరి పొలాల్లో వెన్ను దశలో మొవ్వ పురుగు, కాండం తొలిచే పురుగు కనిపిస్తోందని, అయితే ఈ దశలో నివారణా మందులు కొట్టడం వల్ల ఫలితం ఉండదని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ మెరుగు భాగ్యరత్నం సూచించారు. అవగాహన లేని కొంతమంది రైతులు ఎరువుల అంగళ్లకు వెళ్లి ఏవంటే అవి మందులు కొని పిచికారీ చేస్తున్నారని, అయితే ఈ వరి పైరు లేత దశలో పురుగును నివారించుకోవాలని, వెన్ను దశలో పురుగు నివారణ చాలా కష్టమని తెలిపారు. వెన్ను దశలో ముదిరిన వరి మొక్కలను ఈ పురుగు ఎక్కువ ఆశించదని, ఆందోళన అనవసరమని పేర్కొన్నారు. ఖర్చు వృథా తప్ప ఎలాంటి ఫలితం ఉండదని తెలిపారు.

అవయవదానంపై అవగాహన పెరగాలి : టిటిడి ఛైర్మన్

అవయవదానంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ, సదస్సు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

అవయవ దానంపై సమాజంలో అవగాహన పెరగాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం పురస్కరించుకుని స్విమ్స్ నుంచి మహతి ఆడిటోరియం వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. మహతి ఆడిటోరియంలో జరిగిన సభలో కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు కృషి జరగాలన్నారు. మరణం ఖాయమని తెలిసినా, బతుకు మీద ఆశతో అవయవదానానికి చాలా మంది ముందుకు రావడం లేదన్నారు. పంచభూతాలలో అవరించబడిన ఆత్మ ఒక్కటే శాశ్వతమని, అవయవాల శాశ్వతం కాదన్నారు. అవయవాల ట్రాన్స్‌ప్లాంట్ చేసే అత్యుత్తమ ఆస్పత్రి వ్యవస్థ మనవద్ద ఉందన్నారు. టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో వైద్య సౌకర్యాలకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తిరుపతిలో క్యాన్సర్ వ్యాధి నయం కాకపోతే దేశంలో మరెక్కడా నయం కాదన్నట్లుగా బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీని రూ.250 కోట్లతో స్విమ్స్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు దిగ్విజయంగా జరుగుతున్నాయన్నారు. స్విమ్స్‌లో ఇప్పటికే కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే లివర్, ప్యాంక్రియాస్ మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. టిటిడి జెఈఓ, స్విమ్స్ సంచాలకులు సదా భార్గవి మాట్లాడుతూ అవయవదానంపై అవగాహన పెంచేందుకు విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్.శ్రీనాథరెడ్డి, బర్డ్ స్పెషల్ ఆఫీసర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, స్విమ్స్ డీన్ అల్లాడి మోహన్ పాల్గొన్నారు.

చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణాల వేగం పెంచండి

తిరుపతి సిటీ : చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనుల వేగం పెంచాలని టీటీడీ జేఈవో సదా భార్గవి ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను ఆమె శుక్రవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరు గురించి ఈఈ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తయిన రెండు ఫ్లోర్లతో పాటు మిగిలిన నాలుగు ఫ్లోర్లు నవంబరు చివరికి పూర్తి చేయాలన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి కోడానికి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డిని ఆదేశించారు. డిప్యూటీ ఈఈలు జ్యోతయ్య, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో బీసీ పోస్టును ఓసీతో భర్తీ

గిరిజన, బీసీ సంఘాల నిరసన

అనివార్య కారణాలతో తప్పలేదు : వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్

సంస్కృత జాతీయ విశ్వ విద్యాలయంలో బీసీ మహిళకు రావాల్సిన ఉద్యోగాన్ని ఓసీతో భర్తీ చేయడంతో గిరిజన, బీసీ సంఘాలు శుక్రవారం ధర్నా నిర్వహించాయి. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వీసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బీసీ మహిళకు న్యాయం చేయాలని నినదించారు. వీసీ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ చల్లా వెంకటేష్ ఇద్దరూ కలిసి కారుణ్య నియామకాల్లో ఒక బీసీ మహిళకు రావాల్సిన ఉద్యోగాన్ని ఓసీకి ఇచ్చారన్నారు. టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు కె.అక్కులప్పనాయక్ మాట్లాడుతూ గతంలోనూ ఇదే యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రోస్టర్లు పాటించకుండా గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. సంస్కృత వర్సిటీలో అణగారిన వర్గాలు ఉద్యోగం చేసే అర్హత లేదా అని ప్రశ్నించారు. వీసీ మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమని, తాము రూల్ ప్రకారం భర్తీ చేయాలనుకున్నామని, అయితే అనివార్య కారణాల వల్ల ఆమెకు రావాల్సిన పోస్టును ఓసీ కేటగిరీకి ఇచ్చామని వివరణ ఇచ్చారు.

స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ జమ

రూ. 54.81 కోట్లు పావలావడ్డీ జమ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్వయం సహాయక సంఘాల అక్కా చెల్లెమ్మల సాధికారత దిశగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డి.కె. బాలాజీ అన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం, జనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదిక నుండి నాలుగో విడత స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం లబ్ధి మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ చేసే కార్యక్రమానికి వర్చువల్ విధానంలో కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి.కెబాలాజీ ,అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మల సాధికారత కోసం.. ఆర్థిక భరోసాను కల్పించే దిశగా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 36973 స్వయం సహాయక సంఘాలు గాను సున్నా వడ్డీ సాయం కింద వైయస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.54.81 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, ఏపీ డి ప్రభావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, స్వయం సహాయక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక తాళపత్ర స్కానర్ ప్రారంభం

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక తాళపత్ర స్కానర్‌ను శుక్రవారం టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, జెఈవో సదా భార్గవితో కలిసి ప్రారంభించారు. ఈవో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర తాళపత్ర పరిశోధన సంస్థ దేశంలోనే అతిగొప్ప సంస్థగా ఎదగాలని, టీటీడీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. తాళపత్రాల్లో దాగి ఉన్న రహస్యాలను అందరికీ అందించాలని, ఇందుకోసం ఈ స్కానర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా. ఏ.వి.రాధేశ్యామ్, డీన్లు గోలి సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు సులభ్ సంస్థ చెల్లించాలి : సిఐటియు

తిరుమల : తిరుమలలో సులభ్ సంస్థలో పనిచేసిన కార్మికులకు చెల్లించాల్సిన ఒక నెల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నేత టి సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 1700 మంది కార్మికులకు రెండు కోట్ల రూపాయల వరకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, సులభ కార్మికులు పదేపదే సులభ సంస్థ యాజమాన్యాన్ని కోరుతున్నప్పటికీ వాళ్లు స్పందించకపోవడం అన్యాయం అన్నారు. తిరుమల హెల్త్ ఆఫీసర్ ఈ సమస్యను టిటిడి యాజమాన్యం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. శ్రీవారికి సేవ చేస్తున్న పేద కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించడానికి టిటిడి ఈవో ఎందుకు చర్యలు తీసుకోలేదని, దర్శన సౌకర్యం, లడ్డు కార్డు ఇస్తామన్నా ఈవో హామీ ఏమైందని ప్రశ్నించారు.

'సంఘమిత్ర'ను సూళ్లూరుపేటలో ఆపాలి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

'సంఘమిత్ర' ఎక్స్‌ప్రెస్ రైలుకు సూళ్లూరుపేటలో స్టాపింగ్ ఇవ్వాలని ప్రయాణికులు వేడుకొంటున్నారు. సూళ్లూరుపేట వాసులు, శ్రీహరికోట ఉద్యోగులు బెంగుళూరు వెళ్ళడానికి డైరెక్ట్ రైలు సదుపాయం లేదని, శ్రీహరికోట – బెంగుళూరు మధ్య నడిచే కర్ణాటక ఆర్టీసీ బస్సు పైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. సూళ్లూరుపేట వాసులకే కాకుండా ఇస్రో ఉద్యోగులకు, శ్రీసిటీ వంటి సెజ్‌లో విస్తరించిఉన్న పరిశ్రమలను దృష్టిలో ఉంచుకుని ట్రైన్ వసతి కల్పించాలని కోరుతున్నారు. పాట్నా నుంచి సూళ్లూరుపేట, చెన్నయ్ మీదుగా బెంగుళూరు వెళ్లే సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైలుకు సూళ్లూరుపేటలో స్టాపింగ్ ఇవ్వాలని, ఎంపి గురుమూర్తి ఆ దిశగా రైల్వే అధికారులతో మాట్లాడాలని సూళ్లూరుపేట రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాళహస్తి సుబ్రమణ్యం, కార్యదర్శి రవీంద్ర విజ్ఞప్తి చేశారు.

ఎన్‌హెచ్ రోడ్డు నిర్వాసితులకు పరిహారమివ్వాలి : వ్యకాసం

ప్రజాశక్తి - పెళ్లకూరు

మండలంలోని నెలబల్లి గ్రామం సర్వే నంబర్ 497లో అక్కగారిపేట దళితులకు ఎన్‌హెచ్ 71లో భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పనులను అడ్డగించి నిరసన తెలిపారు. నాయుడుపేట –పూతలపట్టు జాతీయ రహదారిలోని అక్కగారిపేట దళితులు రోడ్డు పనులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, బాధితులు ఎన్.సురేష్‌బాబు, ఇ.ఉదయ్‌కుమార్, టి.వెంకటేశ్వర్లు, ఇ.బాబు, ఇ.సులోచనమ్మ, ఇ.రాగమ్మ, బి.జగయ్య పాల్గొన్నారు. ఈ విషయమై తహశీల్దార్‌ను వివరణ కోరగా అక్కగారిపేట రైతుల నష్టపరిహారం సంబంధించి జాయింట్ కలెక్టర్‌కు నివేదిక పంపామని, పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

ప్రేక్షకులకు అందుబాటులో కృష్ణతేజ థియేటర్

తిరుపతి టౌన్ : తిరుపతి గ్రూప్ థియేటర్ నందు కొత్తగా రీ మోడలింగ్ చేసిన కష్ణ తేజ ఎయిర్ కండిషన్ డిజిటల్ 4కె ఎట్మాస్ థియేటర్ ప్రేక్షకులకు అందుబాటులోనికి వచ్చింది... శుక్రవారం సాయంత్రం ఫస్ట్ షో ఈ థియేటర్ నందు మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళాశంకర్ సినిమా ప్రదర్శించారు. ముందుగా గ్రూప్ థియేటర్స్ అధినేత మాజీ శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి మాజీ చైర్మన్ డాక్టర్ చదలవాడ కష్ణమూర్తి, వారి కుమార్తె సుమలత, అల్లుడు నిడవదోలు శాసన సభ్యులు గడ్డం శ్రీనివాసులు, మరో కుమార్తె కవిత ,అల్లుడు జెట్టి సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై థియేటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం థియేటర్లో కూర్చొని కొద్దిసేపు సినిమాను వీక్షించారు.

డిసెంబర్ నాటికి ఎస్వీ మ్యూజియం పనులు పూర్తి

ప్రజాశక్తి -తిరుమల తిరుమలలో శ్రీవేంకటేశ్వర మ్యూజియం ఆధునికీకరణ పనులకు ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. అధునాతన టెక్నాలజీతో టీసీఎస్ అండ్ మ్యాప్ సిస్టమ్స్ సంస్థలు రూ.145 కోట్లతో అభివద్ధి పనులు చేస్తున్నాయని ఛైర్మన్ భూమన తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు విజ్ఞానం అందించే విధంగా మ్యూజియం సిద్ధమవుతుందన్నారు. మ్యూజియంలో అన్ని సౌకర్యాలు ఉన్నా భక్తుల తాకిడి తక్కువగా ఉందన్నారు. భక్తులు మొదట దైవ దర్శనానికే ప్రాధాన్యంగా భావిస్తారన్నారు. ఆలయం విశిష్టత, పురాతన మార్పులను భక్తులు తెలుసుకోవడం లేదని చెప్పారు. అభివద్ధి చేసిన మ్యూజియాన్ని డిసెంబరు కల్లా భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

గోకులకృష్ణ ఫార్మసీ కళాశాలలో జాతీయస్థాయి సదస్సు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అసోసియేషన్ అఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ అఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ శాఖ సహకారంతో కరెంట్ అఛీవ్మెంట్స్ చాలెంజెస్ అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ అఫ్ డ్రగ్ డెలివరీ అనే అంశం మీద జాతీయ స్థాయి సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం సి. శ్రీనివాస బాబా, జి.బ్రహ్మయ్య జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ ప్రారంభ ఉపన్యాసంలో సదస్సు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఆ తరువాత ముఖ్య అతిధులు డాక్టర్ కే. వెంకట రమణ, డాక్టర్.డి.నరేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి సదస్సులలో పాల్గొని కొత్త కొత్త విషయాలను తెలుసు కోవడం ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా మరింత మెరుగ్గా చదువులో రాణించవచ్చని తెలిపారు. ముఖ్య ఉపన్యాసకులు డాక్టర్. దివిటీ రంగనాయకులు, రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రకాష్ కటకం పాల్గొన్నారు. ఈ సదస్సుకు వివిధ కళాశాలల నుంచి 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఏ. పి. టి. ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆఫీస్ బేరర్లు .కే.హిమబిందు, డాక్టర్ బి.జ్యోతి, గోకుల కష్ణ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ముచ్చకాయల సురేష్, నారాయణ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరినాధ బాబా, సెవెన్ హిల్స్ కాలేజీ అఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ కే.శరవణ కుమార్ పాల్గొన్నారు.

తిరుపతి బాలోత్సవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో తిరుపతి, రేణిగుంటలోని ప్రభుత్వ, మున్సిపల్, టిటిడి ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్యోద్యమంలో మహిళల పాత్ర, స్వాతంత్ర్య పోరాట యోధులు, సంఘసంస్కర్తల గురించి విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. తిరుపతి బాలోత్సవం నాయకులు మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ, రెడ్డెప్ప, గురునాథం, నెమలేటి కిట్టన్న, మునిరామయ్య, ఒ.వెంకటరమణ, పద్మజ, మోహనమూర్తి, మునీంద్ర, ముఖేష్, తహసున్నీసా, పద్మనాభం, మునిలక్ష్మి, షాజహాన్ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలి : డీఈవో

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో చదివే విద్యార్థినిలు క్రమశిక్షణ కలిగి, విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతరంగాల్లో రాణించాలని తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాధికారి డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల 72వ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహదేవమ్మ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థినిలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కళాశాలలో చదివిన డాక్టర్ రాజేశ్వరి మూర్తి, కమలా మీనన్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ కృష్ణ ప్రశాంతి, ఆర్కే రోజా సెల్వమణి తదితరులు ఎందరో ఉన్నత రంగాల్లో రాణించాలని గుర్తు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. మహదేవమ్మ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ కలిగి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ దామోదరం, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, పిఆర్‌ఓ రవి, ఫోటోగ్రాఫర్ శేఖర్, స్టూడెంట్ కౌన్సిల్ ఇన్చార్జ్ డాక్టర్ భువనేశ్వరి దేవి, వార్డెన్ డాక్టర్ విద్యుల్లత, వార్డెన్లు నాగపద్మ, శారద, భారతి, భద్రమని, ఉమారాణి, ఉమాదేవి, లక్ష్మి, విద్యార్థినీలు పాల్గొన్నారు.



కళాశాల వ్యవస్థాపక దినోత్సవంలో డీఈవో భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ కె.మహదేవమ్మ

క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్రెడాయి ప్రాపర్టీ షోను పురప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని పిఎల్‌ఆర్ కన్వెన్షన్ హాలులో క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్పో 2023ని జ్యోతి ప్రజ్వలనం చేసి కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి పుర ప్రజలే కాకుండా జిల్లా ప్రజానీకం ఈ ప్రాపర్టీ ఎక్స్పోజింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్లు, అపార్టుమెంట్లు, డూప్లెక్స్ గృహాలు, విల్లాలు కొనుగోలు చేసుకునేవారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రాపర్టీ ఎక్స్పోలో బ్యాంకు రుణాలు ఇవ్వడం ఆనందకరమైన విషయమన్నారు. తిరుపతిలో తాము 18 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేశామని, దీనివల్ల క్రెడాయి సంస్థకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. క్రెడాయి సభ్యుల సూచన మేరకు తిరుపతిలో 22ఎ నిషేధహిత భూములకు న్యాయం చేస్తామన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతిలో ఇలాంటి ప్రాపర్టీ షోలు నిర్వహించడం వల్ల గృహాలు కొనుగోలు చేసేవారికి ఎంతో ఊరట ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్ ఎస్‌కె బాబు, క్రెడాయి ఎపి ఛైర్మన్ రామారావు, తిరుపతి ఛైర్మన్ వి.శ్రీనివాసులు, అధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు, కోశాదికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

15లోపు ఆడిటోరియం సిద్ధం చేయండి : కమిషనర్

తిరుపతి టౌన్ : ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఆడిటోరియం సిద్ధం చేయాలని కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తుడా కార్యాలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఆర్ట్ స్టూడియో పనులను పరిశీలించారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు దాదాపు 30 కోట్ల రూపాయల స్మార్ట్‌సిటీ నిధులతో ఈ ఆడిటోరియం నిర్మిస్తున్నామన్నారు. 600 మంది కూర్చుని కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా ఈ ఆడిటోరియం ఏర్పాటు చేశామన్నారు. సౌండ్ సిస్టమ్, స్క్రీన్, గ్రీన్ రూమ్స్ అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆడిటోరియం లో ఏర్పాటు చేసే పరదాల తయారీ పరిశీలించి అందంగా ఉండేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్ ఉన్నారు.

పెండింగ్ ఫైల్స్ పరిష్కరించండి

పట్టణ ప్రణాళికా విభాగంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఫైల్స్‌ను వెంటనే పరిష్కరించి అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్, మాస్టర్‌ప్లాన్ రోడ్లలో టిడిఆర్ బాండ్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు పూర్తి చేసినా కొన్నిచోట్ల టిడిఆర్ బాండ్లు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి ఇచ్చిన వారు ఇంకా రిజిస్ట్రేషన్ చేయకపోవడం వల్ల ఆలస్యం అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డి.సి.పీ. శ్రీనివాసులు రెడ్డి, ఏ.సి.పీ. బాల సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్లు హసీం, నరేంద్ర, రాజశేఖర్, సర్వేయర్ దేవానంద్ పాల్గొన్నారు.

తమిళ వ్యాకరణాన్ని శ్రద్ధగా బోధించాలి

ప్రజాశక్తి - గుడిపల్లి

విద్యార్థులకు చాలా శ్రద్ధగా వ్యాకరణాన్ని బోధిస్తే చక్కగా నేర్చుకుంటారని అనేక ఉదాహరణలతో సహా యువరాజ్ వివరించారు. శ్రీలంక దేశానికి చెందిన 'ఇలక్కణం' పత్రిక ఎడిటర్ యువరాజ్ ద్రవిడ విశ్వ విద్యాలయం తమిళ విభాగం ఆచార్య టి.విష్ణుకుమరన్ ఆధ్వర్యంలో తమిళ వ్యాకరణంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎకె వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఒ డాక్టర్ ఎంఎస్ దుర్గాప్రవీణ్ పాల్గొన్నారు.

దివ్య దక్షిణ జ్యోతిర్లింగ యాత్ర

తిరుపతి టౌన్ : భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐ ఆర్ సి టి సి భారత్ గౌరవ టూరిస్ట్ రైలును ప్రవేశపెట్టింది. ఈ భారత్ గౌరవ టూరిస్ట్ రైలుకు సామాన్య మధ్యతరగతి ప్రజల నుంచి మంచి స్పందన ఆదరణ లభిస్తుందని జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ సత్య ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి రైల్వే స్టేషన్ లో విఐపి లాంజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ జనరల్ మేనేజర్ (జేజిఎం) కిషోర్ సత్య మాట్లాడుతూ భారత్ గౌరవ టూరిస్ట్ రైలు దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, కేరళ ప్రాంతాల్లోనే యాత్రికుల కోసం దక్షిణ దివ్య క్షేత్రాలను, జ్యోతిర్లింగాలను సందర్శించడానికి ఐఆర్ సిటిసి అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. జ్యోతిర్లింగ సహిత దివ్య దక్షిణ యాత్ర ఆఫర్లు:తిరువణ్ణామలై (అరుణాచలం), మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూరులోని ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలను కవర్ చేస్తూనే, భక్తులు, ప్రయాణీకులు జ్యోతిర్లింగం (రామేశ్వరం) దర్శనం పొందే ఏకైక అవకాశం అని అన్నారు.ఎకానమీ కేటగిరీకి (స్లీపర్ క్లాస్) రూ.14,300గా నిర్ణయించామన్నారు. థర్డ్ ఏసీ రూ.21,900గా ఉందన్నారు. టికెట్ బుకింగ్ వివరాల కోసం ఫోన్ నెంబర్: 8287932313, 8287932315 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ వేణుగోపాల్ సుకుమార్ పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో భూకబ్జాకు యత్నం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాజులకాలం నుండి తమకు సంక్రమించిన భూమికి నకిలీ పత్రాలు సష్టించి కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు మోహన్, గోపాలకష్ణ, సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ రేణిగుంట మండలం అన్నాస్వామిపల్లె గ్రామ లెక్క దాఖల సర్వే నెంబర్లు 341/1, నాలుగు ఎకరాలు, 341/2 లో 1 ఎకరా 66 సెంట్లు, 341/3 లో 3 ఎకరాల భూములు తమ ఆధీనంలో ఉన్నాయని, ఇందులో వారసత్వంగా సేద్యం చేసుకుంటున్నామన్నారు. ఈ భూములపై తిరుపతి జీవకోన ప్రాంతానికి చెందిన మురళి, ప్రతాప్ అనే వ్యక్తులు నకిలీ పత్రాలు తీసుకొచ్చి దౌర్జన్యంగా మా భూముల్లోకి ప్రవేశించి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రేణిగుంట తహాశీల్దార్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేసి బోర్డులు తొలగించామన్నారు. ఇప్పటికే ఈ విషయంపై పోలీసులు కబ్జాకు పాల్పడిన వారిని వారి ఆధారాలను తీసుకొని రావాల్సిందిగా ఆదేశించినా వారు రాలేదన్నారు. నకిలీ పత్రాలతో కబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

టీడీపీ హయాంలోనే టీటీడీ ఛైర్మన్లుగా బీసీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగుదేశం పార్టీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా బీసీలను నియమించారని.. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలలో బీసీలను ముఖ్యమంత్రిగా చేసిన దాఖలాలు లేవని టిడిపి తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి మాత్రమే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ టిటిడి ఛైర్మన్లుగా బీసీలకు అవకాశమిచ్చిందని, సీఎం జగన్ అన్ని పదవులు కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటిస్తున్నామంటూనే బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నాయకులు మధుసూదన్, గాండ్ల జగన్నాథం, ఆముదాల తులసీదాస్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశవ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా దళితులు బహుజనులపై దాడులకు తెగబడుతూ మారణ హోమాన్ని సృష్టిస్తున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనువాదుల పాలనలో దళిత, గిరిజన, బహుజనులు ఉత్తమ మానప్రాణాలను బిక్కుబిక్కుమంటూ కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డా యన్నారు. ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత బహుజనులపై ఉందన్నారు. బహుజన వర్గాల జీవన రంగాలలో విద్య, ఉద్యోగం, వైద్యం ఇలా అనేక రంగాలలో ఉన్న వారిపై చిన్న చూపు చూస్తూ అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సుధాకర్ బాబు, గోవిందస్వామి, కంజాక్షి కుమార్, ప్రభాకర్, మధుసూదన్, కాయం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు పోరాడుదాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశంలోని అణగారిన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని, అంబేద్కర్ రాజ్యాంగ ఆశయాల సాధన కోసం పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.శివరాజు తెలిపారు. తిరుపతి గ్రామీణ మండలం ఓటేరులో ఈనెల 13న నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహేష్, గోవింద స్వామి, కార్తీక్, మురగయ్య, గోపి, రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బలిజ భవన్ నిర్మాణానికి కలిసిరావాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో నిర్మించ తలపెట్టిన బలిజ భవన్ నిర్మాణానికి పార్టీలకతీతంగా కలిసి రావాలని బలిజ జేఏసీ అధ్యక్షులు నీలం బాలాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాయలసీమలోనే అత్యధికంగా బలిజలు ఉన్నారని గుర్తించి తిరుపతి నరసింహతీర్థం మార్గంలో ఎకరా 51 సెంట్లు స్థలాన్ని మంజూరు చేసిందని, నిర్మాణానికి రూ.5 కోట్లను మంజూరు చేసే విధంగా అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో అధికారం చేతులు మారడంతో బలిజ భవన్ నిర్మాణం ఆలస్యం జరిగిందన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బలిజ భవన్ స్థలాన్ని శుభ్రం చేయడానికి నగరపాలక సంస్థతో నిధులు మంజూరు చేయించారన్నారు. త్వరలో కాపు కార్పొరేషన్ నుంచి బలిజ భవన్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయనున్నారని ప్రకటించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్, ఆళ్వారు మురళి, సురేష్, శ్రీనివాసులు, సతీష్, శశికళ, భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

28న యాదవ భవన నిర్మాణానికి భూమి పూజ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల 28న తిరుపతి నగరంలోని రామ తులసి కళ్యాణ మండపం సమీపంలో యాదవ భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాసుదేవ యాదవ సేవా సంఘం అధ్యక్షులు మునస్వామి యాదవ్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతికి వచ్చే యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఉద్దేశంతో తగిన వసతులతో కూడిన యాదవ భవనాన్ని నిర్మించడానికి తిరుపతిలోని రాజకీయ పార్టీలకు అతీతంగా యాదవులందరం ఒక తాటిపైకి వచ్చి మంచి లక్ష్యంతో ముందడుగు వేశామన్నారు. సేవా సంఘం కార్యదర్శి హేమంత్ కుమార్ యాదవ్, కోశాధికారి రామచంద్ర యాదవ్, బుసగాని లక్ష్మయ్య యాదవ్, నరసింహ యాదవ్, తులసి యాదవ్, అశోక్ సామ్రాట్ యాదవ్, భరణి యాదవ్, చింతా రమేష్, గంగరాజు, కట్టా జయరాం యాదవ్, లీలాయాదవ్, నాగరాజు, వాసు, ఆనంద్ యాదవ్, మధుసూదన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'నా భూమి-నా దేశం'

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో 'నా భూమి- నా దేశం' కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి పది రకాల పండ్ల జాతి మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి జాతీయ సేవ పథకం వాలంటీర్లచే నా భూమి-నా దేశం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డా.రెడ్డిశేఖర్, డా.సరళ, డా.వాణి, డా.సంతోష్, డా.లీలావతి, ప్రొఫెసర్లు డా.మంజుల, డా.శ్రీలత, ఫార్మ్ సూపరింటెండెంట్ డా. సునీత, లైబ్రేరియన్ డా.రామలక్ష్మి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

క్యాంపస్: విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి భారతదేశాన్ని అభివద్ధి వైపు నడిపించాలని ఉపకులపతి ఆచార్య డి. భారతి అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో ముగింపు వేడుకల్లో భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని వర్సిటీ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయం, ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలలో 75 రకాల పండ్ల మొక్కలను నాటి ప్రారంభించారు. ఇండియన్ ఆర్మీలో 28 సంవత్సరాలు సేవలు అందించి ప్రస్తుతం మహిళా విశ్వవిద్యాలయంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య డి.భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశం పట్ల సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, డీన్లు ఆచార్య సుజాత, ఆచార్య అనురాధ, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య కాత్యాయిని, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పిఆర్వో డాక్టర్ శ్రీరజిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నా భూమి-నా దేశం.. నేల తల్లికి నమస్కారం కార్యక్రమాన్ని శిరుగురాజుపాలెం పంచాయతీ ఎగువగుళూరు సమీపంలో సర్పంచ్ మురళీమోహన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి నేల తల్లికి నమస్కారం చేశారు. అమరవీరులకు వందనం తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీవో భార్గవి, పంచాయతీ కార్యదర్శి సుజాత, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: మండలంలోని నెలబల్లి, కొత్తూరు, చెంబేడు, పెళ్లకూరు గ్రామాలలో స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తులు, సైనికులు మొదలైన అమరవీరులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని ప్రజలకు తెలియజేస్తూ ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏవో ప్రవీణ, ఏపీఎం మునిరాజా, పంచాయతీ కార్యదర్శి మధుమోహన్ దాస్, సర్పంచ్ సంచి కష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పేడు: నా భూమి-నా దేశం.. నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను శుక్రవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి, అముదూరు, చిందేపల్లి, చింతలపాలెం, పల్లం, మునలిపేడు, నచ్చనేరి, సీతారాంపేట, ఎండీ పుత్తూరు పంచాయతీలలో శిలాఫలకాల వద్ద పుట్టిన ఊరు గొప్పతనాన్ని, నేలతల్లి గొప్పతనాన్ని పుణ్యభూమిలో స్వతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన వారిని స్మరించుకుంటూ జాతీయ సమైక్యతను చాటిచెప్పడం జరిగింది. సర్పంచులు పెంచలయ్య, ముని రామయ్య, ఏపీవో దేవరి, జేఈ బాలాజీ, టెక్నికల్ అసిస్టెంట్లు రవీంద్రుడు, మనోహర్, వెంకటాద్రి, ఎంపీ రెడ్డి, గ్రామ సచివాలయం అధికారులు, వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లను అమ్మకానికి పెట్టడం దారుణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 107 తో మెడికల్ సీట్లను కేటాయింపుల్లో కొత్త విధానం అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసిలోని పేదవారు వైద్య విద్యను అభ్యసించడానికి వీలు లేకుండా నిబంధనలు తీసుకొచ్చారని సమతా సైనిక్ దళ్ తిరుపతి జిల్లా కార్యదర్శి గండికోట సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కొనసాగిన విధానం ప్రకారం 15 శాతం ఆల్ ఇండియా కోటాగా, మిగిలిన 85 శాతం రాష్ట్ర ప్రభుత్వమే మెరిట్(50 శాతం), రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా మరో 50 శాతం సీట్లను భర్తీ చేసేదన్నారు. కొత్తగా తీసుకొచ్చిన 107 జీవో ప్రకారం 85 శాతం సీట్లలో 50 శాతం కేవలం ధనిక వర్గాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే పొందడానికి వీలయ్యే రెండు కేటగిరీలను(సెల్ఫ్ ఫైనాన్సింగ్, ఎన్నారై కోట)లను తీసుకొచ్చి మెడికల్ సీట్లను అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తిరుపతి నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, యూత్ జనరల్ సెక్రెటరీ నాగార్జున, తిరుపతి నగర అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ భూమనకు శుభాకాంక్షలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టీటీడీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డికి ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు, రాష్ట్ర సాంప్రదాయ కళల క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ చిలమంద మునికష్ణయ్య శుక్రవారం భూమన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి శెట్టిపల్లి మాజీ ఉప సర్పంచ్ రమేష్, రణధీరపురం పంచాయతీ ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, రాజారావు, చిలమంద డిల్లిబాబు, మురళి, మధు, రవి పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం ఆపాలి

ప్రజాశక్తి-క్యాంపస్: మేధావులను తయారు చేస్తున్న విశ్వవిద్యాలయంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం ఆపాలని పాలకులకు మీరైనా కలలో చెప్పండి గాంధీజీ అంటూ అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ప్రధాన గ్రంథాలయం ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆర్కే నాయుడు, శివశంకర్ నాయక్, చిన్న, చంద్రశేఖర్‌నాయక్, చంద్ర, బాటసారి, నాగేంద్ర మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాలకు విశ్వవిద్యాలయంలో మూడు రోడ్ల పేరుతో వ్యాపార మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, హరీష్, గణేష్, రవి, లింగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రుమియాన్‌ను ఆవిష్కరించిన టయోటా



ప్రజాశక్తి తిరుపతి సిటీ : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) దేశీయ విపణిలోకి సరికొత్త బహుళ వినియోగ వాహనం (ఎంపివి) రుమియాన్ ను ఆవిష్కరించినట్లు టీకేఎం వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఈ విభాగంలో కంపెనీకి 30 శాతానికి పైగా వాటా ఉంది. కొత్త వాహనం ఏడు సీట్లు, 1.5 లీటర్ పెట్రోల్ ఇంజన్, 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్స్‌తో వస్తోంది. సిఎన్జి వేరియంటు లభ్యం అవుతుందని తెలిపారు. వాహనం ధర బుకింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. పెట్రోల్ పై లీటరుకు 20.51 కిలోమీటర్లు, సిఎన్జి పై కిలోకు 26.11 కిలోమీటర్లు చొప్పున మైలేజ్ ఇస్తుందన్నారు. రాబోయే పండుగ సీజన్లో ఈ మోడల్ ను మార్కెట్ లోకి తీసుకొస్తామని వెల్లడించారు. టయోటా, సుజుకి మధ్య కుదిరిన అంతర్జాతీయ సహకార ఒప్పందం కింద రుమియాన్‌ను మారుతి సుజుకి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా స్కిమ్స్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కాపుగున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్ ఎంసీఏ, ఎంబీఏ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ఏ వత్తిలోనైనా బాధ్యతగా పనిచేయడం, సామాజిక స్పహతో వ్యవహరించడం అతి ముఖ్యమన్నారు. ఇక ఎన్‌బీ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నీతి, నిబద్ధత, విలువలే విద్య పరమార్థం అన్నారు. డాక్టర్ ఏ.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇక కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ విద్యార్థులందరూ మానవ సంబంధాలు, విలువలను పాటిస్తే మంచి మార్గంలో పయనిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం, యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్టర్స్ కౌన్సిల్ సంయుక్తంగా శుక్రవారం పట్టణంలోని కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తిపై వ్యాసరచన, నత్య, పాటలు, వక్తత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు అధ్యక్షతన వేడుకలు జరిపారు. కార్యక్రమానికి ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో నాయకులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి కలిగి ఉండాలన్నారు. సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వేంకటేశ్వర రావు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సౌభాగ్యలక్ష్మి, సౌదామిని, నిర్మల, గోపాలకష్ణ, రమణ, స్వప్న, సునీత, భూలక్ష్మి, యంజీ బాలాజీ, కుసుమ గణేష్, గరికపాటి రమేష్, ఉదయ్ భాస్కర్, సుధాకర్ రావు, సుజాతమ్మ, వెంకాయమ్మ, కోలా సంగీత, రాధిక, ప్రభాకరరెడ్డి, ఇస్మాయిల్, పసుపులేటి విశ్వనాథం, ఫకీర్ రెడ్డి, మస్తాన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టీడీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ చెప్పారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని 10వ వార్డు పరిధిలో పట్టణ అధ్యక్షురాలు సుమతమ్మ, క్లస్టర్ ఇన్ ఛార్జి మిన్నల రవితో కలసి టీడీపీ మినీ మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామని ఆయన తెలిపారు. ఇక 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారికి ప్రతి నెలా రూ.1,500 ఇస్తామన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు అందజేస్తామన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయనున్న టీడీపీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక 'మహాశక్తి' గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనిత, మల్లీశ్వరి, శ్రీలక్ష్మి, సరోజనమ్మ, సుజాత, చంద్రకళ, నందు, 10వ వార్డు ఇన్‌ఛార్జి మస్తాన్ , షాకీర్ అలీ, సతీష్, రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సేవలో బియ్యపు పవిత్రారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పట్టణంలోని బహదూర్‌పేటలో వెలసిన నల్లగంగమ్మ అమ్మవారిని శుక్రవారం వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమె స్వగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే బియ్యపు పవిత్రారెడ్డిని దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సుమతి, వైసీపీ నేతలు భారతమ్మ, పూల కష్ణమూర్తి, కొట్టే శరవణ, ఉమాదేవి, దీపిక, జయశ్రీ అమ్ములు, రాజేష్, సురేష్, కుమార్, బలరాం, హైమావతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

- ముగ్గురు యువకుల అరెస్టు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ వద్ద ఆర్‌పీఎఫ్ పోలీసుల సహకారంతో స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకొని శుక్రవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తొండూరు సొసైటీకి చెందిన కొమ్మలపూడి రవికుమార్, కారూరుకు చెందిన శ్రీహరికోట ప్రకాష్, తమిళనాడుకు చెందిన భూమినాదం ముత్తు ఉన్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

ఐక్యత విజయపథం పాదయాత్రకు స్పందన

ప్రజాశక్తి-వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని బంగారుపేట లో ఐక్యత విజయ పదం పాదయాత్ర వ్యవస్థాపకులు జి ఎస్ ఆర్ కె ఆర్ విజయ్ కుమార్ చేనేత కార్మిక సదస్సు నిర్వహించారు. గత కొంతకాలంగా తడ మండలం నుండి ఐక్యత విజయ పదం పాదయాత్ర చేపట్టి పతి పల్లెల్లోని పేద బలహీనవర్గాల ప్రజా సమస్యల పట్ల నేరుగా వారితో చర్చిస్తూ శుక్రవారం వెంకటగిరి కి చేరిన పాదయాత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. క్రాస్ రోడ్డు కోడలి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలు వేసి ఈ ఎస్ ఎస్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ స్థల భవనర్మానికి కషి చేస్తానన్నారు. అనంతరం పాదయాత్ర త్రిపుర సెంటర్, ఎంఆర్‌ఓ ఆఫీస్ సర్కిల్ నుండి కంపాలెం మీదుగా పాదయాత్రను కొనసాగించారు. వివిధ కుల వత్తులు వారిని కలుసుకుంటూ వారి సమస్యలను వింటూ స్పందిస్తూ అర్జీలు తీసుకుంటున్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కి ప్రజలు ద్వారా స్పందన వస్తూ ఉన్నది. ఈ క్రమంలో మధ్యాహ్నం బంగారు పేట లోని సావడి దగ్గర చేనేత కార్మికులతోసదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు కోన మల్లికార్జున రావు, నరసింహులు పాల్గొని, చేత కార్మికులు ఏ విధంగా ఇబ్బందులకు గురవుతున్నారో వివరించారు. జీఎస్టీ, కరెంట్ బిల్లులు, ఇల్లు ఇటీవల కార్మికులు పెన్షన్లు రావడంలేదని మరియు ప్రభుత్వం రైతులకు ఇచ్చినట్లే రాయితీలు, గిట్టుబాటు ధరలు చేనేత కార్మికులకు అందించాలని ఆయన కనిపించుకున్నారు. ఈ విషయంపై స్పందించిన ఆయన ఈ సమస్యలపై ఐక్యత విజయ పదం ఆధ్వర్యంలో పై కేంద్ర రాష్ట్ర స్థాయి సమస్యల పై చర్చించి పరిష్కారాన్ని కషి చేస్తానన్నారు. బంగారుపేట శాంతి కార్మికులు మగ్గం తో నేసిన వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని యారాసి. ఈశ్వరయ్య గుంటూరు విజయ్ కుమార్ ఐక్యత విజయపదం అధ్యక్షులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత విజయ్ పదం సభ్యులు విజయ శ్రీ, గోపి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన అసోసియేషన్ సభ్యులు వెంకటయ్య, ధనంజయ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చిల్లకూరు: చింతవరం గ్రామంలో రూ.2 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు చేవూరు నాగరాజు, చేవూరు నాగరాజు, గూడూరు రూరల్ సీఐ దశరథ రామారావు, తిరుపతి జిల్లా డీఎంఅండ్‌హెచ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి-గూడూరు: ఆకస్మికంగా ఖాళీ ఏర్పడిన పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని.. గురు వారానికి నామినేషన్ల ప్రక్రియ పూర్తయిందని.. గూడూరు డివిజన్‌లో మొత్తం 11 వార్డు సభ్యులకు 21 నామినేషన్లు, ఒక సర్పంచ్ స్థానానికి నాలుగు నామినేషన్లు వచ్చాయని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సర్పం చులకు ఈనెల 19వ తేదీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని.. ఎక్కడైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి - గూడూరు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని.. ఆయా శాఖలో ఉత్తమ సేవలందించిన వారి పేర్లు తెలియజేస్తే వారికి ప్రశంసాపత్రాలు అందిస్తామని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. డివిజన్ స్థాయిలో ప్రగతి నివేదిక తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో డీఎస్పీ సూర్యనా రాయణరెడ్డి, కమిషనర్ వెంకటేశ్వరరావు, తహాశీల్దారు లీలారాణి, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు భూహక్కులు గొప్ప నిర్ణయం

ప్రజాశక్తి -పిచ్చాటూరు : రైతులకు భూమి హక్కులకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని.. దస్తావేజుల ద్వారా భూములు కొనుగోలు చేసి సాగుచేసుకుంటున్న వారందరికీ మేలు చేకూరేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆర్డీవో రామారావు అన్నారు. శుక్రవారం పిచ్చాటూరు తహాశీల్దార్ కార్యాలయంలో నాగలాపురం, నారాయణవనం, కేవీబీపురం, పిచ్చాటూరు తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పలు సూచనలు చేశారు.